క్లుప్తంగా

నేడు ఎంపీ, ఎమ్మెల్యే రాక

బి.కొత్తకోట/ కురబలకోట : రాజంపేట ఎంపీ మథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మంగళవారం బి.కొత్తకోట నగర పంచాయతీలో పర్యటించి అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని కమిషనర్ పీఆర్.మనోహర్ తెలిపారు. నగర పంచాయతీ కార్యాలయంలో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు, లబ్ధిదారులకు సోలార్ లైట్లు పంపిణీ చేశాక ఎంపీ నిధులతో నగర పంచాయతీకి అందించిన మూడు ట్రాక్టర్లను, ఇందిరమ్మకాలనీలో నిర్మించిన వెల్‌నెస్ కేంద్రాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

కురుబలకోట మండలంలో..

ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాధరెడ్డిలు కురబలకోట మండలంలో పర్యటిస్తారని మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల వాసుదేవరెడ్డి తెలిపారు. చింతమాకులపల్లె ఆర్బీకేను వారు ప్రారంభిస్తారన్నారు.

ఈ చలానాలు రద్దు చేయాలి

బి.కొత్తకోట : ఆటో డ్రైవర్లకు పోలీసులు విధిస్తున్న ఈ చలానా విధానాన్ని రద్దు చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సలీంబాషా డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు పీఎఫ్, ఈఎస్‌ఐ పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అధిక జరిమానాలు విధించే ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, గణేష్ కుమార్,భాస్కర్, జయరాం, రామన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని ధర్నా

బి.కొత్తకోట : బి.కొత్తకోట సమీపంలోని పెయింటర్స్ కాలనీలో ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి కాపాడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మనోహర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేసుకుంటున్నారని, దీనిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై తహసీల్దార్ రఫీక్ అహ్మద్ మాట్లాడుతూ కాలనీలో ప్రభుత్వ భూమికి సర్వే నిర్వహించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. బీసీ భవన్‌కు కేటాయించిన భూమికి సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

నేడు ద్విచక్రవాహనాల వేలం

పీలేరు రూరల్ : పీలేరు సర్కిల్ పరిధిలో గత ఏడాది సారా కేసులో పట్టుబడ్డ మూడు ద్విచక్ర వాహనాలకు మంగళవారం ఉదయం వేలం పాట నిర్వహిస్తున్నట్లు సీఐ మోహన్‌రెడ్డి తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు వేలం నిర్వహిస్తామని, ఆసక్తిగల వారు వేలంలో పాల్గొనాలని కోరారు.

రోడ్డు నియమాలు పాటించాలి

పీలేరు : డ్రైవర్లు రోడ్డు నియమాలు పాటించాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా రికార్డులు కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని తెలిపారు.

నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

పీలేరు రూరల్ : స్థానిక ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ మునిచంద్ర తెలిపారు. కార్యక్రమంలో పీలేరు, కేవీపల్లె, కలకడ, గుర్రంకొండ, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం మండలాల్లోని వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవచ్చునని చెప్పారు.

రాష్ట్ర షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపిక

మదనపల్లె సిటీ : రాష్ట్ర షూటింగ్‌బాల్ సబ్ జూనియర్ పోటీలకు జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్‌బాబు తెలిపారు. ఈనెల 18,19 తేదీల్లో జిల్లాలోని కె.వి పల్లిలో 6వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూటింగ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నట్లు తెలిపారు. ఇందులో కోసం బాల,బాలికల జిల్లా జట్టును ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఖాదర్‌బాషా, యూసుఫ్, మురళి, ఉదయ్, సుజాత, గాయత్రి, సౌభాగ్యలు పాల్గొన్నారు.

జిల్లా షూటింగ్‌బాల్ అసోసియేషన్ కార్యవర్గం

మదనపల్లె సిటీ : స్థానిక నిమ్మనపల్లె రోడ్డులోని వశిష్ట స్కూల్‌లో సోమవారం అన్నమయ్య జిల్లా షూటింగ్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం వివరాలకు రాష్ట్ర పరిశీలకుడు పరశురాముడు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా నీరుగట్టి వెంకటరమణారెడ్డి, కార్యదర్శిగా గౌతమి, గౌరవ అధ్యక్షులుగా సాయిశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సాగర్, రెడ్డిశ్రీనివాస్, కోశాధికారిగా జంబం సురేష్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా సయ్యద్‌బాషా, నాగేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా పవన్‌కుమార్, మురళి, ఉమ, భారతి, లీగల్ అడ్వైజర్‌గా బయ్యారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నరేష్‌బాబు, టెక్నికల్ కమిటీ సభ్యులుగా ఖాదర్‌బాషా, సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ జట్ల ఎంపిక కమిటీ సభ్యులుగా యూసుఫ్, మురళి, ఉదయ్,కుమార్‌నాయక్, సుజాతలను ఎన్నుకున్నారు.

అఖిలాండేశ్వరీ.. ఆదిపరాశక్తి పాహిమాం

- ఘనంగా దసరా ఉత్సవాలు
- ఆలయాల్లో ప్రత్యేక హోమాలు
- వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనం


మదనపల్లె : అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం


ములకలచెరువు: శ్రీకోట చౌడేశ్వరీదేవి ఆలయంలో అఖండ దీపారాధన


మదనపల్లె: వాసవాంబ అలంకారంలో అమ్మవారు


వాల్మీకిపురం: త్రిపురసుందరి అలంకరణలో నల్లవీరగంగాభవాని


వాల్మీకిపురం: అన్నపూర్ణాదేవి అలంకరణలో కామేశ్వరి అమ్మవారు


పీలేరు: గాయత్రీదేవి అలంకారంలో అంకాలమ్మ


కేవీపల్లె : ఆదిపరాశక్తి అలంకరణలో చౌడేశ్వరిదేవి


కలికిరి : బాలత్రిపురసుందరీ దేవిగా ఎల్లమ్మ


నిమ్మనపల్లె: ఎసుపు అలంకరణలో మాతమ్మ తల్లి


గుర్రంకొండ : గాయత్రీదేవి అలంకారంలో రెడ్డెమ్మతల్లి

మదనపల్లె సిటీ : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం అమ్మవారు అఖిలాండేశ్వరి , చాముండేశ్వరీగా భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక వాసవీభవన్‌లో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని వాసవాంబ అలంకారంతో అలంకరించారు. అమ్మవారి ఆలయంలో ఉదయం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని కమిటీ సభ్యులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అలాగేఆలయంలో వాసవీ మహిళా సంఘం ఆధ్వర్యంలో బొమ్మలకొలువు ఏర్పాటు చేశారు. స్థానిక నీరుగట్టువారిపల్లెలోని తొగటవీరక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో శ్రీచౌడేశ్వరి అమ్మవారిని కుంకుమ అలంకారంలో అలంకరించారు. స్థానిక దేవళంవీధిలోని శ్రీ సోమేశ్వరస్వామి ఆలయంలో శ్రీ లలిత త్రిపురసందరిదేవి అమ్మవారిని విష్ణుదుర్గ అలంకారంతో అలంకరించారు. సీటీఎం రోడ్డులోని రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారికి అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అయ్యప్ప నగర్‌లో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో వేదమాత గాయిత్రిదేవి, భువనేశ్వరినగర్‌లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు చేశారు.

త్రిపురసుందరి అలంకరణలో

వాల్మీకిపురం : దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక శ్రీ నల్లవీరగంగాభవాని అమ్మవారి ఆలయంలో గంగాభవాని అమ్మవారు త్రిపురసుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే స్థానిక శ్రీ లక్ష్మీకామేశ్వరస్వామి ఆలయంలో కామేశ్వరి అమ్మవారు అన్నపూర్ణాదేవి, వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో పద్మావతిదేవి, చింతపర్తిలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు చందనం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవార్లను ఉదయం సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చన, అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. పూజారి జనార్ధన్, అర్చకులు శీనాస్వామి, భక్తులు పాల్గొన్నారు.

గాయత్రీదేవి అలంకరణలో రౌద్రాల అంకాలమ్మ

పీలేరు : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగాస్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో వెలసిన శ్రీ రౌద్రాల అంకాలమ్మ అమ్మవారు సోమవారం గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఉదయం అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే స్థానిక నెహ్రూబజార్‌లో వెలసిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు అమ్మవారి అర్చకులు ఆలయంలో చంద్రశేఖర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అమ్మవారు లలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆదిపరాశక్తి అలంకరణలో చౌడేశ్వరిదేవి

కేవీపల్లె : మండలంలోని చీనేపలెల్లో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారు ఆదిపరాశక్తి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారికి దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పూజారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. అలాగే గర్నిమిట్ట యల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు.

బాల త్రిపుర సుందరీదేవిగా ఎల్లమ్మ

కలికిరి : శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం కలికిరి గ్రామ దేవత ఎల్లమ్మ భక్తులకు బాలత్రిపుర సుందరీదేవి అలంకారంలో దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, విశేష అలంకరణ చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం చేశారు. అలాగే । పట్టణంలో వెలసిన శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు భక్తులకు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

గాయత్రిదేవి అలంకరణలో గౌరమ్మ

తంబళ్లపల్లె : మల్లయ్యకొండపై శరవన్నవరాత్రులలో భాగంగా దసరా వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గౌరమ్మ ఆలయంలో పూజారి శేఖర్ అమ్మవారికి గాయత్రిదేవి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

అమ్మవారికి అఖండ దీపారాధన

ములకలచెరువు : దసరా ఉత్సవాల్లో భాగంగా సోంపాళ్యంలో వెలసిన శ్రీ కోట చౌడేశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో సోమవారం అఖండ దీపారాధనను మహిళలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం మొత్తం దీపాలతో అలంకరించారు. విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను ప్రధానం చేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

గాయత్రీదేవి అలంకారంలో రెడ్డెమ్మతల్లి

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లెలో వెలసిన రెడ్డెమ్మతల్లి శ్రీ గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం శ్రీ రెడ్డెమ్మతల్లితోపాటు గుర్రంకొండ గ్రావుదేవతలైన శ్రీ గంగమ్మతల్లి,శ్రీపోలేరమ్మ తల్లి, శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవార్లు గాయత్రీ దేవి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

ప్రకృతి వ్యవసాయ కూరగాయలతో ఆరోగ్యం


అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

వాల్మీకిపురం : ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతిలో పండించే కూరగాయలతో ఆరోగ్యంగా జీవించవచ్చునని జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖ ఎస్‌ఎఫ్‌ఏ పవన్ అన్నారు. మండలంలోని అయ్యవారిపల్లి క్లస్టర్ పరిధిలో ప్రకృతి సాగు పద్ధతిలో పండించిన వ్యవసాయ దిగుబడులకు సంబంధించిన స్టాల్‌ను సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి ప్రకృతి దిగుబడులు, వాటి ప్రయోజనాలు అన్న అంశంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఫిరోజ్ ఖాన్, వ్యవసాయశాఖ ఏడీఏ వాణిశ్రీ, ఏపీఎం శ్రీనివాసులు, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి, రాయుడు, ఆనంద, ప్రకృతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సొంతింటికల నెరవేర్చాం

ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి

పీలేరు : ప్రతి కుటుంబానికి సొంతింటికల నెరవేర్చామని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పీలేరు మండలంలో ఇప్పటివరకు 12 వేల పట్టాలు ఇచ్చామని, మరో 3,500 పట్టాలు ఈ నెలాఖరికి పంపిణీ చేస్తామన్నారు. నియోజకవర్గంలో దాదాపు 30 వేల ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కిందన్నారు. పీలేరు వంద పడకల ఆస్పత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వచ్చే నెలలో ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. అదే రోజు వాటర్‌గ్రిడ్ ద్వారా ప్రతి గ్రామానికి తాగు, సాగునీరు అందించడానికి భూమి పూజ ఉంటుందని చెప్పారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం 50 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం నిధులు ఇస్తాయన్నారు. దీంతో గ్రామాలు సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పీలేరు బైపాస్ రోడ్డు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. పనులు పూర్తి అయితే ట్రాఫిక్ సమస్య తీరుతుందని తెలిపారు. పీలేరులో 40 ఆర్‌వో ప్లాంట్ల ద్వారా ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్‌ఖాన్, ఆర్డీవో రంగస్వామి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కారపాకల భాస్కర్‌నాయుడు, ఎంపీపీ సతీష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు, డాక్టర్ హబీబ్‌బాషా, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, దండు జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అందకపోవడంపై ఆందోళన

మదనపల్లె : పట్టణంలోని గాంధీపురం, కుమారపురం, గాండ్లవంక, బండమీద ప్రజలు పదినెలలుగా తమ ప్రాంతాల్లో రేషన్‌బియ్యం పంపిణీ సక్రమంగా జరగడంలేదని సోమవారం సబ్ కలెక్టరేట్ ఎదుట జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ ప్రాంతాలకు రేషన్ పంపిణీకి సంబంధించి షాపునెం-3కు కేటాయించారని, జనవరిలో 6ఏ కింద షాప్ సీజ్ చేశారన్నారు. తర్వాత మేలో షాపు ఆథరైజేషన్‌ను ఇతరులకు కేటాయించి, వారికి సక్రమంగా స్టాక్ ఇవ్వకుండా సివిల్ సప్లయిస్ డీటీ రెడ్డెప్ప ఇబ్బందులు పెడుతున్నారన్నారు.

దారి సమస్య పరిష్కరించాలని నిరసన

వాల్మీకిపురం : మదనపల్లి- తిరుపతి పట్టణాల మధ్య నిర్మిస్తున్న నాలుగు వరుసల జాతీయ రోడ్డు వలన తమ పొలాలకు, పల్లెలకు రోడ్డు లేకుండా పోతుందని ఫత్తేపురం, కూరపర్తి, ఓబులంపల్లి గ్రామస్తులు సోమవారం జాతీయ రహదారి వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. గతంలో తమ పొలాలకు వెళ్లేందుకు ఉన్న దారులన్నీ కనుమరుగు అవుతున్నాయన్నారు. దీంతో తాము పొలాలకు వెళ్లాలన్నా, పశువులకు గడ్డి తీసుకురావాలన్నా కిలోమీటర్ల దూరం వెళ్లి రావాల్సి వస్తోందని, పండించిన పంటలను సైతం మోసుకొని రావాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ అండర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తే సులువుగా తాము పొలాలకు, పరిసర పల్లెలకు వెళ్లేందుకు వీలుంటుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు దారి వసతి కల్పించాలని వారు కోరారు. లేని పక్షంలో తాము ఆందోళనలకు దిగుతామని రైతులు హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు మదనమోహన్ రెడ్డి, కనకమ్మ, పూర్ణ, రెడ్డెమ్మ, సుబ్బమ్మ, అలివేలు, రాజన్న, వెంకటేశు, సుబ్బయ్య, చిన్నబాబు, గంగయ్య, శ్రీరాములు, సుధాకర్, ఆనంద్, పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి


మానవహారం నిర్వహిస్తున్న మహిళలు, అధికారులు

కలకడ : ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టడం బాధ్యతగా భావించాలని ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, వెలుగు కార్యాలయంలో బాల్యవివాహ రహిత భారతదేశం, బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కోసం స్వయం సహాయక సంఘాల కృషి అనే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. బాల్యవివాహాల వలన కలిగే దుష్పరిణామాలను తెలియజేశారు. చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించి, కలకడ నాలుగురోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. ఏపీఎం రమేష్, ఐసీడీఎస్ ఏపీఓ శాంతమ్మ, వెలుగు సీసీలు, మహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం

పీలేరు రూరల్ : బాల్యవివాహాల రహిత సమాజాన్ని నిర్మించడానికి సమష్టి కృషి అవసరమని సీడీపీఓ రాజమ్మ అన్నారు. సోమవారం వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడైనా బాల్య వివాహాలు జరపాలని ప్రయత్నిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఏపీఎం లక్ష్మణ్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉమా, స్వర్ణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

ములకలచెరువు : బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏపీఎం హరినాథ్, సర్పంచ్ రహమత్‌బీ అన్నారు. సోమవారం వెలుగు కార్యాలయంలో సంఘమిత్రలు, అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను బాలికల తల్లిదండ్రులకు వివరించాలన్నారు.

అవగాహన ర్యాలీ

నిమ్మనపల్లె : బాల్యవివాహాల నివారణపై అవగాహన కల్పిస్తూ సోమవారం వెలుగు ఏపీఎం రజని ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి బాల్యవివాహాలను అరికట్టడంలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం


కేవీపల్లె: కళ్ల అద్దాలు పంపిణీ చేస్తున్న అధికారులు


పీలేరు: వైద్యశిబిరంలో మందులు పంపిణీ


టి.సదుంలో వైద్య పరీక్షల కోసం క్యూలో ప్రజలు

కేవీపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కేవీపల్లె గ్రామ సచివాలయం 2 పరిధిలోని లక్ష్మీరెడ్డిగారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే కళ్ల సమస్య ఉన్నవారికి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ పొత్తపు సతీష్‌రెడ్డి, డాక్టర్ పావనగౌరి తదితరులు పాల్గొన్నారు.

355 మందికి వైద్య సేవలు

పీలేరు రూరల్ : మండలంలోని వేపులబైలులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 355 మందికి వైద్య సేవలు అందించినట్లు ఎంపీడీవో మురళీమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన వైద్యశిబిరంలో పలువురికి వైద్య సేవలు అందించడంతోపాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెంగల్‌రాయుడు, ఉప సర్పంచ్ పవన్‌కుమార్‌రెడ్డి, నాయకులు వి.పి. రమేష్‌రెడ్డి, డాక్టర్లు సతీష్‌కుమార్, లక్ష్మీప్రసన్న, ప్రవీణ్, శివయ్య, దీప తదితరులు పాల్గొన్నారు.

పల్లవోలు గ్రామంలో ..

కలికిరి : మండలంలోని పల్లవోలు గ్రామంలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో 300 మందికి వైద్యసేవలందించారు. సర్పంచ్ బీబీ ఆయేషా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులు కలిగిన వారికి గుర్తిస్తున్నారన్నారు. వ్యాధి గ్రస్తులను ఆయా గ్రామాల్లో జరుగు ఆరోగ్య సురక్ష క్యాంపులకు తరలించి స్పెషలిస్టు వైద్యులచే ఉచితంగా ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసమైన వారిని ఉచిత కార్పొరేట్ వైద్యానికి రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆఘా మొహిద్దీన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, మండల ప్రత్యేక ఆహ్వానితులు వెంకటరమణారెడ్డి(ఎంఆర్‌జీ), ఎంపీడీఓ గంగయ్య, వైద్యాధికారులు చిన్నరెడ్డెప్ప, కావ్యగంధ, హిమబిందు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జుబేర్ అహ్మద్ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్య సేవలు

పెద్దమండ్యం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే వచ్చి చికిత్సలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీధర్‌రావు అన్నారు. మండలంలోని బండ్రేవు ప్రాథమిక పాఠశాల వద్ద సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపుకు వచ్చిన ప్రజలకు, రోగాల బాధపడుతున్న వారికి నలుగురు డాక్టర్‌లు చికిత్సలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

టి.సదుం పంచాయతీలో

పెద్దతిప్పసముద్రం : మండలంలోని టి.సదుం పంచాయతీలో సోమవారం జరిగినన జగనన్న ఆరోగ్య ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ప్రజలు పోటెత్తారు. స్థానిక వైఎస్సా ర్‌సీపీ నాయకుడు తోటి మంజునాథ్ రోగుల సౌకర్యార్థం ఉచితంగా మూడు ఆటోల సౌకర్యం కల్పించారు. ఎంపీపీ మహమూద్, జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ, సర్పంచ్ శారద, ఉప సర్పంచ్ పీఎస్ మధు, ఎంపీటీసీ జయలలిత, రవిచంద్రారెడ్డి, ఎంపీడీవో గిరిధర్ రెడ్డి సమక్షంలో వైద్య శిబిరం నిర్వహించారు.

పేదలకు వరం

ములకలచెరువు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరంగా మారిందని ఎంపీపీ సాయిలీలా, సర్పంచు రాంబాబునాయుడు, ఎంపీటీసీ మహేశ్వరీ అన్నారు. సోమవారం మండలంలోని చౌడసముద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేసినట్లు చెప్పారు. వైద్య పరీక్షలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

రాచవేటివారిపల్లెలో

నిమ్మనపల్లె : మండలంలోని రాచవేటివారిపల్లె సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని తహసీల్దార్ సీ.ఆర్.మంజుల, మెడికల్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ సుబ్రహ్మణ్యం, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రమణారెడ్డి, ఎంపీటీసీ రెడ్డివెంకటేష్ కార్యక్రమానికి హాజరై జగనన్న ఆరోగ్య సురక్ష ప్రయోజనాలను ప్రజలకు తెలియజేశారు. వైద్యశిబిరంలో 702 మంది హాజరై వివిధ ఆరోగ్యసమస్యలపై చికిత్సలు పొందారు.

నేడు చింత పండు ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

కురబలకోట : సౌత్ ఇండియాలోనే తొలిసారిగా కురబలకోట మండలం చెన్నామర్రి మిట్ట వద్ద చింతపండు ప్రాసెసింగ్ యూనిట్‌లో మిషన్ల ద్వారా చింతపండు ఉత్పత్తులను తయారు చేయడం ప్రారంభమవుతోంది. మంగళవారం ఈయూనిట్‌ను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డితో కలసి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ట్రయల్ రన్ నిర్వహించి ప్రారంభించనున్నారు. ఇందుకు సర్వం సిద్ధమైంది. చెన్నామర్రి మిట్ట వద్ద ప్రతిష్టాత్మకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ (కెవిఐసీ) కింద రూ. 5 కోట్ల వ్యయంతో చింత పండు ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరా 20 సెంట్లు స్థలాన్ని ఇందుకు కేటాయించింది. ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాధరెడ్డి చొరవతో ఇది మంజూరైంది.

కమనీయం.. కల్యాణం

గుర్రంకొండ : మండలంలోని తరిగొండ గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. సోమవారం టీటీడీ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఆలయంలో చలువపందిళ్లు, పచ్చని తోరణాలతో పెళ్లివేదికను అందంగా అలంకరించారు. ముందుగా మూలవర్లకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య మేళతాళాలతో శాస్త్రోక్తంగా మాంగల్యధారణ కావించారు.

అంతర్‌రాష్ట్ర టెన్నికాయిట్ విజేత బి.కొత్తకోట

బి.కొత్తకోట : డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం అంతర్‌రాష్ట్ర టెన్నికాయిట్ పోటీల్లో బి.కొత్తకోట క్రీడాకారులు విజేతగా నిలిచారు. మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీ విజేతలకు ఆదివారం రాత్రి బహుమతులను ప్రదానం చేశారు. సింగిల్స్ విభాగంలో మొదటి బహుమతి మంజునాథ్ (బి.కొత్తకోట), రెండో బహుమతి ఉదయకుమార్‌రెడ్డి (బి.కొత్తకోట), మూడో బహుమతి ప్రమోద్‌కుమార్ (పలమనేరు), నాలుగో బహుమతి చిన్నప్పయ్య (చిత్తూరు) దక్కించుకున్నారు. డబుల్స్ టెన్నికాయిట్‌లో మొదటి బహుమతి మంజునాథ్-ఉదయ్ జట్టు, రెండో బహుమతి ప్రమోద్‌కుమార్-చిన్నప్పయ్య, మూడో బహుమతి జబీవుల్లా-రోషన్, నాలుగో బహుమతి హర్షవర్ధన్‌రెడ్డి-బాలాజీ జట్లు గెలుచుకున్నాయి. విజేతలకు నగదు బహుమతి, మెడల్, మెమెంటోలను స్థానిక ప్రముఖుల ద్వారా అందజేశారు. ఈ పోటీల్లో సింగిల్స్ తరపున 26 జట్లు, డబుల్స్ తరపున 32 జట్లు పాల్గొన్నట్టు నిర్వహకులు కే.మంజునాథ్ తెలిపారు.

జగనన్నకు చెబుదాం వినతులకు సత్వర పరిష్కారం

– డిప్యూటీ కలెక్టర్ సందీప్

మదనపల్లె : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన వినతులకు సంతృప్తికర పరిష్కారాలు చూపాలని, సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ సందీప్ అధికారులకు సూచించారు. సబ్ కలెక్టరేట్‌లో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మదనపల్లె మున్సిపాలిటీ 1వవార్డు సచివాలయ సిబ్బంది ప్రజలతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ధృవపత్రాల మంజూరులో అనవసర కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని జి.కృష్ణమూర్తి ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కమిషనర్ కే.ప్రమీల ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

ఆర్థికాభివృద్ధి కోసమే పెరటికోళ్ల పంపిణీ

తంబళ్లపల్లె : గ్రామీణ ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించేందుకే ప్రభుత్వ సబ్సిడీతో పెరటికోళ్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్ తెలిపారు. సోమవారం పైలట్‌ప్రాజెక్టుగా ఎంపికైన ఎద్దులవారిపల్లె పంచాయతీలో జాతీయ వర్షాధార అభివృద్ధిపథకం కింద 24 మంది రైతులకు పెరటికోళ్లు పంపిణీ చేశారు. 2.5 ఎకరాల పొలం కలిగిన రైతుకు ఒక యూనిట్‌లో 20 కోళ్లు పెంచుకునేందుకు మంజూరు చేశారు